ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

వరంగల్

fb.com/vaartha Digital

Published from Warangal, Karimnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

21-1-2026 బుధవారం సంపుటి: 31 సంచిక: 350 పేజీలు: 8+16 వెల: 6.50

బైంసా ప్రమాదంలో నలుగురు దుర్మరణం 3

టిటిడి తరహాలో యాదగిరి ట్రస్టుబోర్డు 6

## 79 నియోజకవర్గాల్లో ఇంటెగ్రేటెడ్ పాఠశాలలు మంజూరు

2500 మంది విద్యార్థులకు వసతి కల్పన..
నాణ్యతలో రాజీ లేదు
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**గరిడేపల్లి, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ప్రపంచంలోనే ఆదర్శవంతమైన విద్యాసంస్థలుగా నిలుస్తాయని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ అన్నారు. గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలో 200 కోట్లతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణ పనులను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డిపల్లిలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఈ ఏడాది చివరి వరకు పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులు ఆదేశించారు. ఐదు లక్షల 36వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్న ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణం పారదర్శకంగా ఉండాలని, నిర్మాణంలో రాజీ పడే ప్రసక్తే లేదని తెలిపారు. ఈ పాఠశాలలో 2500 మంది విద్యార్థులకు విద్యను అందించడంతోపాటు వారికి వసతి కల్పించే విధంగా అన్ని అధునాతన హంగులతో కూడిన పాఠశాల భవనాలను, హాస్టలను, దీనిలో పనిచేసే సిబ్బందికి క్వార్టర్స్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 79 నియోజకవర్గాలలో 79 ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను మంజూరు చేయగా, వీటిలో 76 పాఠశాలలకు టెండర్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాల నిర్మాణంలో భాగంగా 20 కోట్ల రూపాయలతో మంజూరు చేసిన బిటి డబుల్ రోడ్డు ను వచ్చే వేసవికాలం వరకు పూర్తి చేయాల్సిందిగా ఇంజనీరింగ్ అధికారులను మంత్రి ఆదేశించారు. వ్యవసాయ క్షేత్రంగా గుర్తింపు పొందిన మారుమూల గ్రామమైన గడ్డిపల్లి గ్రామానికి ఇంటిగ్రేటెడ్ పాఠశాల లాంటి విద్యాసంస్థలు రావడం గర్వకారణం అని తెలిపారు. భవన నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలు ఉండేలా చూసుకోవాలని నాణ్యతలో రాజీ పడే ప్రసక్తే లేదని ఆయన ఉద్ఘాటించారు.

# 7 గంటలు ప్రశ్నల వర్షం

ఫోన్ ట్యాపింగ్‌లో రాజకీయనేతల పాత్రపై హరీష్‌ను ప్రశ్నించిన సిట్

రేవంత్ రెడ్డి నివాసం వద్ద వాహనం నుంచి ఎలా ఫోన్ ట్యాపింగ్ జరిగింది?

మరికొందరు బిఆర్‌ఎస్ ముఖ్యులకు సిట్ తాఖీదులు?



విచారణకు వెళ్తున్న హరీష్

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా దుమారం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ నేత హరీష్ రావును సిట్ అధికారులు మంగళవారం నాడు ఏడు గంటల పాటు విచారించారు. ఈ కేసులో రాజకీయ నేతల వాంగ్మూలంలో హరీష్ రావు రెండ వ వారు. ఇంతకు ముందు బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి నవీన్ రావును ఎనిమిది గంటల పాటు విచారించడం తెలిసిందే. ఆయన వెల్లడించిన వివరాల ఆధారంగా హరీష్‌రావును సిట్ అధికారులు విచారించారని తెలిసింది. హరీష్ రావు విచారణలో ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి రాజకీయ నేతల పా త్రతో పాటు అప్పట్లో పిసిసి అధ్యక్షుడుగా వున్న రేవంత్ రెడ్డి ఇంటి వద్ద ప్రత్యేకంగా ఒక వాహనం వుంచి అందులోనుంచి జరిగిన ఫోన్ ట్యాపింగ్ గురించి సిట్ అధికారులు హరీష్‌రావును విచారించారని సమాచారం. సిట్ ఎస్‌పి రవీందర్ రెడ్డితో పాటు ఎసిపి వెంకటగిరి మరో

>>2



తెలంగాణ భవన్‌లో మీడియాతో హరీష్

## విచారణ అంతా ట్రాష్

ఎన్నిసార్లయినా వెళ్తా

ఆ స్కామ్‌తో ఎలాంటి సంబంధం లేదు: హరీష్

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** ఇదిలావుండగా విచారణ అనంతరం హరీష్ రావు నేరుగా బిఆర్‌ఎస్ భవన్‌కు చేరుకుని మీడియాతో మాట్లాడారు. ఫోన్

>>2

# తెలంగాణకు గూగుల్

దావోస్‌లో సంస్థ ఎపిఎసి ప్రెసిడెంట్ సంజయ్ గుప్తాతో సిఎం రేవంత్‌రెడ్డి భేటీ

ట్రాఫిక్, సైబర్ సెక్యూరిటీ, స్టార్టప్‌లు, వ్యవసాయం, క్లైమేట్ ఛేంజ్ రంగాల్లో సహకారం

హైదరాబాద్‌లో జిసిసి ఏర్పాటు అవకాశాలపై యూనిలీవర్ పరిశీలన

మరికొందరు ఉన్నతాధికారులతోనూ సిఎం బృందం భేటీ



దావోస్‌లో గూగుల్ ఎపిఎసి ప్రెసిడెంట్ సంజయ్ గుప్తాతో భేటీ అయిన సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి20:** ప్రపంచ టెక్ దిగ్గజం గూగుల్ సంస్థ వివిధ రంగాల్లో తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చిం ది. వ్యవసాయం, వాతావరణ మార్పు, పట్టణ కాలుష్య సమస్యల పరిష్కారంలో తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకుంటామని తెలిపింది. ట్రాఫిక్ నియం త్రణ, సైబర్ సెక్యూరిటీ, వ్యవసాయం, స్టార్టప్‌లలో భాగస్వామ్యం పంచుకునేందుకు సంసిద్ధత వ్యక్తం చేసింది.దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గూగుల్ ఆసియా పసిఫిక్ ఏరియా (ఏపీఏసీ) ప్రెసిడెంట్ సంజయ్ గుప్తాతో సమావేశమయ్యారు. ప్రధానంగా వాతావరణంలో పెనుమార్పులు, వ్యవసాయంపై దాని ప్రభావం,పట్టణ ప్రాంతాల్లో పెరుగుతున్న కాలుష్యం వంటి సమస్యల పరిష్కా రాలపై సమగ్రంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లా డుతూ ప్రాంతీయ ఆర్థిక వృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న క్యూర్,ప్యూర్, రేర్ అభివృద్ధి నమూనాను వివరించారు. కోర్ హైదరాబాద్ సిటీని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దే ప్రణాళికలను వివరించారు.ట్రాఫిక్ కంట్రోల్,

>>2

ఫ్యూచర్ సిటీకి యుఎఇ సహకారం 7

నాలెడ్జి హబ్‌పై రాయల్‌ఫిలిప్స్ ఆసక్తి 2



## 28 నుంచి బడ్జెట్ పార్లమెంటు

27న అఖిలపక్ష భేటీ

అన్ని పార్టీలకు కేంద్రం లేఖలు

**న్యూఢిల్లీ, జనవరి 20:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 28 నుంచి జరుగనున్నాయి. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టను న్నారు. పార్లమెంట్ సమావేశాల నిర్వహణపై లోక్‌సభ స్పీకర్ ఓ వైపుప్రిసైడింగ్ అధికారులతో సమావేశం నిర్వహించగా,కేంద్రం ప్రభుత్వం ఈ నెల 27న అఖిల పక్ష సమావేశం నిర్వహించనుంది. ఈ మేరకు పార్లమెంటులో ప్రాతినిధ్యం ఉన్న అన్ని

>>2

# చలాన్ల నిర్బంధ వసూళ్లు వద్దు





ట్రాఫిక్ పోలీసులకు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** పెండింగ్ చలాన్ల విషయంలో వాహనదారులకు హైకోర్టు పెద్ద ఊరటనిచ్చింది, వాహనదారుల నుంచి పెం డింగ్ చలాన్ల వసూలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా ట్రాఫిక్ పోలీసులు ఎక్కడపడితే అక్కడ ఎప్పుడు పడితే అప్పుడువాహనాలను ఆపుతుండడం, చలాన్లు చెల్లించకుంటే వాహనాలను పక్కకు ఆపేసి, తాళాలను లాక్కుంటుండడం, వాహనదారులను నిర్బంధిస్తున్న ఘటనలు పెరగడం తెలిసిందే. చలా న్లు చెల్లించే వరకు వాహనాలను వదలక పోవడంతో వాహనదారులు తమ వద్ద డబ్బులు లేకున్నా ఇతరుల నుంచి అప్పటికప్పుడు తెప్పించుకుని మరీ చెల్లిస్తుండడం విదితమే.కొన్నిసార్లు ద్విచక్ర వాహనదారులు పోలీసులతో వేగలేక తమ వాహనాలను వారికే ఇచ్చేసి వెళ్లిపోయిన ఉదంతాలు వు న్నాయి.ఈ తరహా ఘటనలు జంటనగరాలు, శివార్లలో ఎక్కువగా జరుగుతున్నాయి. దీనిపై న్యాయవాది విజయ్ గోపాల్ హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలుచేస్తూ పోలీసుల చర్యలనుతప్పుపట్టారు. వాహనదారులు నేరగాళ్లు కారని, చలాన్ల వసూలు కోసం పోలీసులు వారిని దొంగల్లా వెంటాడి పట్టుకుంటున్న తీరు అభ్యంతకరమని హైకోర్టుకు తెలిపారు.చలాన్లు చెల్లించకుంటే బలవంతంగా వాహనాల తాళాలను లాక్కోవడం, వాహనాలను పక్కకు తీసుకువెళ్లి గంటల తరబడి వేధించడం వంటి ఘటనలు ఎక్కువయ్యాయని ఆయన తెలిపారు. చలాన్ల వసూలు చట్టబద్దంగా జరగాలని, బ లవంతంగా వసూలు చేయడం సరైంది కాదని ఆయన తెలిపారు. పోలీసుల అతివల్ల వాహనదారులు రోడ్లపై తిరగాలంటే భయపడే పరిస్థితులు నెల కొన్నాయని న్యాయవాది వాదించారు. ఈ విషయంలో పోలీసులను కట్టడి చేయాలని ఆయన కోరారు. న్యాయవాది అభ్యంతరాలను పోలీసు శాఖ తరపు న్యాయవాది ఖండించారు. పోలీసులు ఎవరినీ వేధించడం లేదని తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం పెండింగ్ చలాన్ల విషయంలో పోలీసులు అతి చేయకూడదని ఆదేశించింది. వాహనదారులను చలాన్లు చెల్లించాలని బలవంతం చేయకూడదని పేర్కొంది. ఒకవేళ వాహనదారులు ఇష్ట పూర్వకంగా చలాన్లు చెల్లిస్తే తీసుకోవాలని, లేకుంటే నోటీసులు ఇచ్చి పంపాలని, అంతే తప్పించి వాహనాల తాళాలను లాక్కోవడ ం, వాహనాలను రోడ్డుపై గంటల తరబడి ఆపడం, వాహనదారులను నిర్బంధించడం వంటివి చేయరాదని ఆదేశించింది. పోలీసుల విధులు కేవలం ట్రాఫిక్‌ను పర్యవేక్షించడం వరకేనని, చలాన్ల వసూలు కోసం వాహనదారులను వేధించడం కాదని, ఇది పూర్తిగా చట్టవిరుద్ధమని హైకోర్టు పేర్కొంది. పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిబంధనలను అతిక్రమించి వాహనదాదారులను ఇబ్బందులకు గురిచేయవద్దని హైకోర్టు ఆదేశించింది. ఇటువంటి ఘ టనలు పునరావృత్తం కాకుండా చూడాలని పోలీసు శాఖను హైకోర్టు ఆదేశించింది,

సినిమా టికెట్ ధరల పెంపుపై హైకోర్టు మరోసారి సీరియస్ 2

# నబీన్ నా బాస్!

నేను కార్యకర్తను మాత్రమే: ప్రధాని నరేంద్రమోడీ

పార్టీ కొత్త అధ్యక్షుని ప్రమాణం

అభినందించిన ప్రధాని, కేంద్ర మంత్రులు



మంగళవారం న్యూఢిల్లీలో బిజెపి కొత్త బాస్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, జనవరి 20:** మూడుసార్లు ప్రధానిగా ఉండడం తన జీవితంలో దక్కిన అతిపెద్ద గౌరవం అని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. 50ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి కావడం కాదని, బిజెపి కార్యకర్తగా ఉండటమే తనకు గొప్ప గర్వమని మోడీ వ్యాఖ్యానించారు. బిజెపి నూతన అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యత స్వీకరణలో ప్రధాని మోడీ పాల్గొని పార్టీ శ్రేణుల నుద్దేశించి ప్రసంగించారు. మంగళవారం ఢిల్లీలోని బిజెపి ప్రధాన కార్యాలయంలో జరిగిన 'సంఘటన్ పర్వ్' కార్యక్రమంలో నితిన్ నబిన్ ఎన్నికను అధికారికంగా ప్రకటించారు. రిటర్నింగ్ ఆఫీసర్ కె.లక్ష్ మణ్ చేతుల మీదుగా జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన సర్టిఫికెట్‌ను నితిన్ అందుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, బిజెపి మాజీ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, నితిన్ గడ్కరీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కొత్త అధ్యక్షుడిగా నితిన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. "మోడీ దేశానికి ప్రధానమంత్రి అని, మూడోసారి ప్రధాని అయ్యారని, 50ఏళ్ల చిన్న వయసులో ముఖ్యమంత్రి అయ్యారని, 25 ఏళ్ల నుంచి నిరంతరంగా పాలిస్తున్నారని ప్రజలు

>>2

రాజ్యాంగస్ఫూర్తిని కాలరాస్తున్నారు.. 3
ప్రధాని మోడీపై రాహుల్ మండిపాటు



## నేటి నుంచి జెఇఇ మెయిన్స్ పరీక్షలు

**హైదరాబాద్, ప్రభాతవార్త, జనవరి 20:** దేశంలోని ఐఐటీలు, ఎన్ఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరడానికి జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జెఈఈ) మెయిన్-2026 జనవరి పరీక్షలు నేటి(బుధవారం) నుంచి నరపారంభం కానున్నాయి. ఈ నెల 29 వరకు పరీక్షలు కొనసాగుతాయి. సంబంధించిన అడ్మిట్ కార్డులను అడ్మిట్ కార్డులను శనివారం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈసారి రికార్డు స్థాయిలో దాదాపు 14.50 లక్షల మంది దరఖాస్తు చేసినట్లు సమాచారం. జాతీయ పరీక్షల

>>2





## ఇంటివద్దే ఎఫ్ఐఆర్

ప్రత్యేక కేసుల్లో బాధితులకు పోలీసు సాయం

దేశంలో తొలిసారి సిఐడి నిర్ణయం

**హైదరాబాద్, జనవరి 20, ప్రభాతవార్త:** మహిళలు, చిన్నారులపై జరిగే దాడులు, నేరాలు, ఆస్తి సంబంధిత వివాదాల్లో బాధితులు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనయిన ఘటనలు, ఫోక్సో చట్టం, ఎస్‌సి, ఎస్‌టి కేసులు, బాల్య వివాహాల నిషేధ చట్టం, ర్యాగింగ్ నిరోధక చట్టంలో బాధితుల ఇంటివద్దకే పోలీసులువెళ్లి వారి నుంచి ఫిర్యాదు తీసుకుని అక్కడే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని

>>2

# ఆ గవర్నర్లకు కోపమొచ్చింది!





తమిళనాడు అసెంబ్లీ నుంచి ఆర్.ఎన్. రవి వాకౌట్

కేరళ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగం వివాదాస్పదం

గవర్నర్ల తీరుపై స్టాలిన్, విజయన్ మండిపాటు

స్పీకర్‌కు ఫిర్యాదు చేసిన కేరళ ముఖ్యమంత్రి

రాజ్యాంగ సవరణ చేయాలన్న తమిళ సిఎం

**చెన్నై/ తిరువనంతపురం, జనవరి 20:** దేశంలో పలు రాష్ట్రాలలో ప్రధానంగా దక్షిణాదిలో గవర్నర్లు, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కొంతకాలంగా వివాదాలు నడుస్తున్నాయి. చట్టసభల్లో ఆమోదం పొందిన బిల్లులను రాజ్‌భవన్‌లకు పంపగా, వారాలు, నెలల తరబడి పెండింగ్ పెట్టడం. ఆ వివాదం చివరకు దేశ అత్యున్నత న్యాయస్థానానికి చేరిన విషయం తెలిసిందే. తాజాగా తమిళనాడు, కేరళ రాష్ట్రాల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గవర్నర్ల వ్యవహరించిన తీరుపై ఆ రాష్ట్రాలలోని పాలక పక్ష పార్టీలు అగ్గిమీద

>>2

